**SAMPLE QUESTION PAPER FOR TELUGU – A. P (007) FOR THE ACEDEMIC YEAR 2021 -22**
**AS PER THE NOTES & ORDERS GIVEN BY CBSE.**

# TERM – II

**CLASS – X** **MAX MARKS - 40** **TIME: 2Hr**

---

## భాగం - ఎ

**1 ) ఈ క్రింది గద్యభాగాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులను ఒక వాక్యంలో వ్రాయండి. 5×2= 10**

సృష్టిలో మనిషి మాత్రమే గాక అతని చుట్టూ విస్తారమైన ప్రకృతి ఉంది. ఈ ప్రకృతికి, మనిషికి పరస్పర సంబంధం ఉంది. ఈ అనుబంధాన్ని విస్మరిస్తే మనిషి మనుగడకే ప్రమాదం. కాళిదాస మహాకవి 'అభిజ్ఞాన శాకుంతలమ్' నాటకంలో భరత వాక్యంగా దుష్యంతునిచే మొదటి వాక్యంలో "పాలించేవారు కేవలం ప్రజల హితాన్నే గాక ప్రకృతి హితాన్ని సైతం దృష్టిలో ఉంచుకోవాలి. ప్రకృతి హితం పైనే ప్రజాహితం ఆధారపడి ఉంది" అని చెప్పించారు. ప్రపంచ దేశాలన్నీ ఈ వాక్యాన్ని అర్థం చేసుకోవాలి. ప్రకృతితో కలిసి బతకటం, ఆత్మీయతా బంధము ఏర్పరచుకోవటం తద్వారా ప్రకృతికి ఒక ఆత్మ ఉందనీ, అది మనల్ని తల్లిలా కాపాడుతుందని గుర్తించి మసలుకోవడమే అసలైన మానవత్వం అనబడుతుంది ఉదయించే సూర్యతేజాన్ని జడపదార్థంగా కాక శక్తి ప్రదాత అయిన భగవంతునిగా అర్చిస్తాం ప్రవహించే నదులను దేవతా స్వరూపాలుగా భావించి, ఆ జలాలను పవిత్రంగా పానంచేస్తాం. అందుకే నలుగురూ వాడే తటాకాలను, నదులను, బావులను కలుషితం చేయరాదని వేదమంత్రాలు శాసించాయి. చెట్లంటే ప్రతి ప్రాణికి పరవశమే . ప్రతియింటా మొక్కలు, చెట్లు పెంచాలని, అది గృహస్థ ధర్మమని మహాభారతంలో అనుశాసనిక పర్వంలో భీష్ములవారు బోధించారు పూలమొక్కలు, చెట్లు ఉన్న యింట దేవతలు కొలువుంటారని వివరించింది మహాభారతం. నేలపచ్చదనంలో నీటిచల్లదనంలో సూర్యతేజంలో భగవానుని కరుణను దర్శించగలిగిన ఉదాత్త సంస్కృతి మనది. పాలకులు, ప్రజలు ఈ సందేశాన్ని పాటిస్తే ఈ కరువు కాటకాలు తలెత్తుతాయా ?

ప్రశ్నలు :

i ) మనిషి మనుగడకు ప్రమాదం ఏది ?

ii ) 'శాకుంతలం' లోని సందేశమేమి ?

iii ) మహాభారతంలో ఏమి చెప్పారు ? 5

iv ) మన సంస్కృతి ఎలాంటిది ?

v ) కరువుకాటకాలు నివారించాలంటే ఏం చెయ్యాలి ?

## భాగం - బి

**2 ) క్రింద సూచించిన విధంగా పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ వ్రాయండి. 4m**

నెల్లూరు శాంతినగర్ నివాసి విద్యాసాగర్ తమ ప్రాంతంలో అధ్వాన్నంగా ఉన్న రోడ్ల దుస్థితిని , ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ పురపాలక సంఘ అధికారికి రాసినట్లుగా లేఖ రాయండి.

## భాగం - సి.

**3 ) ఈ క్రింది పద్యపాదానికి గణ విభజన చేసి గురు లఘువులను గుర్తించి ఏ పద్యపాదమో తెలిపి యతి స్థానాన్ని తెలపండి. 1×2= 2**

" విపరీత ప్రతిభాష లేమిటికి నుర్వీనాథ! యీ పుత్ర గా "

**4. ) ఈ క్రింది పదాలలో ఒక దానిని విడదీసి సంధి పేరు సూత్రం రాయండి. 1×2=2**

i ) నెత్తురుటేరులు. ii ) కట్టనుగు

**5 ) ఈ క్రింది సమాసములకు చెందిన పదాలలో ఒకదానికి విగ్రహవాక్యం రాసి, సమాసం పేరు లక్షణం రాయండి. 1×2=2**

i ) మోక్షలక్ష్మి. ii ) కమలానన

**6. ) ఈ క్రింది వానిలో ఒక దానిని గూర్చి అడిగిన విధంగా రాయండి. 1×2=2**

i ) " సూర్యచంద్రులు దివారాత్రములకు అధిపతులు " ఈ వాక్యము ఏ అలంకారమునకు చెందినదో తెలిపి లక్షణం రాయండి.

ii ) అర్థాంతరన్యాసాలంకార లక్ష్య , లక్షణము వ్రాయండి.

## భాగము - డి

**7. ఈ క్రింది ప్రశ్నలలో ఒక దానికి జవాబు రాయండి. 1×3=3**

i ) మహోన్నతులైన స్త్రీల విశేషాలు సేకరిస్తున్న సందర్భంలో సంపాదకులు పొందిన అనుభూతులేమిటి ?

ii ) " బాబూ! ఈ వయస్సులో చదువుకుంటే , ఆ వయస్సులో సంపాదించుకోవచ్చు " ఈ వాక్యం గురించి మీ అభిప్రాయాన్ని రాయండి.

**8. ఈ క్రింది వానిలో ఒక దానికి సందర్భవ్యాఖ్య రాయండి. 1×2=2**

i ) " దాని దుంపదెగ! - ఆ అభిమానం మరీ ఎక్కువైపోతుంది "

ii ) " సంప్రదాయ చరిత్రకారులు స్త్రీలను చరిత్రలో అక్కడక్కడా పౌడర్ అద్దినట్లు అద్దుతుంటారు "

**9. ఈ క్రింది పద్యానికి ప్రతిపదార్థం రాయండి. 4m**

i ) అనవుడు నల్లనవ్వి కమలానన యిట్లను, లెస్సగాక, యో
మునివర! నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము విశ్వనా
థుని కృప పేర్మి నెందఱతిథుల్ చనుదెంచిన గమధేనువుం
బని గొనునట్లు పెట్టుదు నపారములైన యభీప్సితాన్నముల్ .

ii ) తన చూ పంబుధిమీఁదఁ జాచి శ్రవణద్వంద్వంబు రిక్కించి వం
చిన చంచద్భుజముల్ సముత్కటకటీసీమంబులన్ బూన్చి తోఁ
క నభీవీథికిఁ బెంచి యంఘ్రు లిఱియంగాఁ బెట్టి బిట్టూది గ్ర
క్కున నక్కొండ యడంగఁదొక్కి పయికిం గుప్పించి లంఘించుచోన్

**10 ఈ క్రింది వానిలో ఒక దానికి సందర్భ వ్యాఖ్య వ్రాయండి. 1×2=2**

i ) " చిక్కని నొక్కులలో చక్కని పదాలు పడుకున్నాడు "

ii ) " పవనాశకోటి నాశ పరచి గమించెన్ "

**11ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి జవాబు వ్రాయుము .** **1×3=3**

i ) మానవ ప్రస్థానంలో కళ, కవిత, విజ్ఞానం తోడున్నాయని కవి వర్ణించాడు గదా! దీనినెలా సమర్థిస్తావు?

ii ) వ్యాసుని పాత్ర స్వభావాన్ని వివరించండి.

**12. ఈ క్రింది ప్రశ్నలలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి.** **1×4=4**

i ) శ్రీరామ సుగ్రీవుల మైత్రి ఎలా ఏర్పడింది ?

ii ) సీతాన్వేషణ వృత్తాంతాన్ని వివరించండి.

***